## ఆకాశాన్ని అలంకరించిన ఇంద్రధనస్సు..



ప్రకృతి తన శోభను వికసింపజేసింది. కొండల కడలిని తాకిన మేఘాల మధ్య, ఆదివారం మధ్యాహ్నం సమయంలో ఆకాశంలో ఆకర్షణీయ మైన ఇంద్రధనస్సు ఏర్పడింది. హరివిల్లులా విరాజిల్లిన ఈ రంగుల సందడి.. ఆ పరిసరాలను మంత్రముగ్ధంగా మలిచింది. భద్రాద్రిలోని చాతకొండలో నివసించే ప్రజలకు అనూహ్య ఆనందాన్ని కలిగించింది. కొందరు స్థానికులు ఈ అద్భుతాన్ని మొబైల్ ఫోన్లలో చిత్రీకరించగా, మరికొందరు ప్రశాంతంగా ఆ దృశ్యాన్ని తిలకించడమే తృప్తిగా భావించారు. మన చుట్టూ ప్రకృతి ఎంత అద్భుతంగా ఉందో గుర్తుచేస్తూ, మనసుకు ఆహ్లాదాన్నిపంచుతున్నాయి.

ఫోటో : బాలు (ఉపాధ్యాయుడు)
రచన ప్రతినిధి : మాలోత్ అశోక్

జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



## భద్రాద్రి కొత్తగూడెం

సోమవారం | 7 | జులై | 2025 ◆ పేజీలు : 6

### ఇతర కంపెనీ పేర్లతో...

# నకిలీ రేకులు




- వీకే ఇండస్ట్రీలో నకిలీ రేకుల తయారీ..
- పెద్ద మొత్తంలో మోసం బహిర్గతం
- పలు సెక్షన్ ల కింద కేసు నమోదు
- ఇంకా నిర్ధారణకు రాలేదన్న ఎస్ హెచ్ ఓ

**చుంచుపల్లి , జూలై 6, ప్రజాజ్యోతి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని చుంచుపల్లి మండలం, విద్యానగర్ కాలనీ బైపాస్ రోడ్ వద్ద ఉన్నవీకే ఇండస్ట్రీలో నకిలీ రేకుల తయారీ జరుగుతున్నట్టు పోలీసుల దర్యాప్తులో వెల్లడి అయింది. అయితే ఈ విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ప్రముఖ స్టీల్ కంపెనీలైన టాటా స్టీల్, జెఎస్డబ్ల్యు స్టీల్ పేర్లను దుర్వినియోగం చేస్తూ వీకే ఇండస్ట్రీ నకిలీ ఉత్పత్తులు తయారు చేస్తున్నట్లు పోలీసులు నిర్ధారించారు. చుంచుపల్లి స్టేషన్ పోలీసులు స్వయంగా పక్క సమాచారం ఆధారంగా శుక్రవారం మధ్యానం దాడులు జరిపారు. ఇందులో భాగంగా పరిశ్రమలో భారీగా నకిలీ రేకులు, ముద్రణ సామాగ్రి, ఫేక్ బ్రాండింగ్ స్టికర్లు, లైనర్ మార్కింగ్ మిషన్,

మిగతా 2 లో...



నకిలీ పేర్లను ముద్రించే.. లైనర్ మార్కింగ్ మిషన్

## పిఓ మాస్టర్ మైండ్ ...!



2 లో...

## అక్క అంతా బాగున్నారా ...



2 లో...

- సింగరేణిలో ఉద్యోగుల మొబైల్ జాబితా దుర్వినియోగంపై విమర్శలు
- వ్యక్తిగత సమాచారాన్ని హరిస్తున్నారని వాదన
- మనస్థాపనికి గురవుతున్న కొందరు అధికారులు, కార్మికులు
- విజిలెన్స్ అధికారుల తీరుపై సర్వత్ర అసహనం
- సింగరేణి సౌరభ్యాన్ని, యాజమాన్య కీర్తిని మసక బార్చే చర్యలుగా పరిగణన ..
- సంస్థ విజిలెన్స్ విభాగానికి ఆ హక్కు లేదంటున్న న్యాయ నిపుణులు..!

సింగరేణి లో విజిలెన్స్ అధికారుల వ్యవహారం శృతిమించడంతో .. ప్రస్తుతం ఈ అంశం వివాదాస్పదంగా మారుతోంది . ఇటీవల కొంతమంది విజిలెన్స్ అధికారులు విచారణ పేరిట కార్మికులు , కార్మిక నాయకులు , అధికారుల మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకుంటున్నారు . ఈ మొబైల్ ఫోన్లలో వ్యక్తిగత సమాచారం , కుటుంబ అనుబంధాలు , వ్యక్తిగత చాట్ లు , బ్యాంకింగ్ వివరాలు , గోప్యమైన ఫోటోలు వంటి అనేక నిఖార్సైన విషయాలు ఉండటంతో , ఇది మానవ హక్కులకు విరుద్ధమని కార్మిక సంఘాలు , పౌర హక్కుల సంఘాలు తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి . దీంతో సింగరేణి విజిలెన్స్ విభాగం తీరుపై సర్వత్ర విమర్శలు వెల్లువేతుతున్నాయి .




### శృతిమించుతున్న...

# విజిలెన్స్ వ్యవహారం..?

2 లో..

◆ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ప్రజాజ్యోతి

## ఇతర కంపెనీ పేర్లతో.. నకిలీ రేకులు



(మొదటి పేజీ తరువాయి...)

ఇతర వస్తువులను గుర్తించారు. వీటిని అసలైన స్టీల్ కంపెనీ ఉత్పత్తుల్లా మదింపు చేసి విక్రయించేందుకు సిద్ధంగా ఉన్నట్టు భావిస్తున్నారు. పోలీసుల ప్రాథమిక విచారణలో వీకే ఇండస్ట్రీ యజమాని వ్యాపార స్వార్థం కోసమే ఇతర కంపెనీల ఖ్యాతిని దుర్వినియోగం చేస్తూ నకిలీ ఉత్పత్తులు తయారు చేస్తున్నట్టు తేలింది. దీనిపై వచ్చిన ఫిర్యాదుల మేరకు పోలీసులు దాడులు జరిపి కేసు నమోదు చేశారు.ఇందులో వీకే ఇండస్ట్రీ ఆధినేత, సహకరించిన ఇతర నిందితులపై తగిన సెక్షన్స్ .. 318[4]బిఎన్ఎస్, 63 క్రిమినల్ యాక్ట్స కింద కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించారు. ఈ వ్యవహారంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. "ఈ తరహా నకిలీ వ్యాపారాలు ప్రజల నమ్మకాన్ని మోసం చేస్తాయి, ఇలాంటి వారికి కఠిన శిక్ష విధించాలి" అంటూ వినియోగ దారులు మండిపడుతున్నారు.. ఇతర పరిశ్రమల పేరు వాడుతూ నకిలీ ఉత్పత్తులు తయారు చేయడమంటే ప్రజలను మోసం చేయడమే కాకుండా, అసలైన కంపెనీల పరువు కూడా దెబ్బతింటుంది, ఈ తరహా చర్యలపై కఠినంగా స్పందించాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయ పడుతున్నారు. అయితే ఈ విషయంపై చుంచుపల్లి ఎస్ హెచ్ ఓ రవి కుమార్ ను వివరణ కోరగా.. ఈ అంశం పై ఇంకా పూర్తి స్థాయి లో నిర్ధారణకు రాలేదని, ఏదో చిన్న సెక్షన్ ల కింద కేసు నమోదు చేశామని , మరి కొంత సమయం తీసుకొని అన్ని విషయాలు తెలుపుతామని వెల్లడించారు.

## అక్క అంతా బాగున్నారా ...

- ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా.. ఎమ్మెల్యే జారే
- ఆప్యాయంగా పలకరిస్తూ ఆర్టీసీలో ప్రయాణించిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ





**అశ్వారావుపేట, జూలై 06, ప్రజాజ్యోతి:** అక్క అంతా బాగున్నారా? ప్రభుత్వ పథకాలు మీ వరకు చేరుతున్నాయా... అధికారులు అందుబాటులో ఉంటున్నారా.. అంటూ ప్రయాణికులతో కలిసి అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ ముష్టిబండ గ్రామం నుంచి అశ్వారావుపేట వరకు ఆర్టీసీ బస్సులో ప్రయాణించారు. ఈ ప్రయాణంలో ఎమ్మెల్యే జారే ప్రయాణికులలో ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ తమ గ్రామంలో, వ్యక్తిగతంగా అందుతున్న ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలపై ఆరా తీశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రజలకు అందిస్తున్న ఉచిత బస్సు, రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు, విద్యా, వైద్య పథకాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. మీ సమస్యలపై అధికారుల స్పందన ఎలా ఉందని, స్వేచ్ఛగా మీ అభిప్రాయాలు తెలపాలన్నారు . శాసనసభ్యునిగా ఉంటూ ప్రజలతో మమేకమవుతూ, సమస్యలను తెలుసుకొని అవగాహనతో పరిష్కరించేందుకు ఇటువంటి కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని ప్రయాణికులు,ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

# శృతిమించుతున్న.. విజిలెన్స్ వ్యవహారం

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జులై 6, (ప్రజా జ్యోతి) :** సింగరేణి లో విజిలెన్స్ అధికారుల వ్యవహారం శృతిమించడంతో.. ప్రస్తుతం ఈ అంశం వివాదాస్పదంగా మారుతోంది. ఇటీవల కొంతమంది విజిలెన్స్ అధికారులు విచారణ పేరిట కార్మికులు, కార్మిక నాయకులు, అధికారుల మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకుంటున్నారు. ఈ మొబైల్ ఫోన్లలో వ్యక్తిగత సమాచారం, కుటుంబ అనుబంధాలు, వ్యక్తిగత చాట్ లు, బ్యాంకింగ్ వివరాలు, గోప్యమైన ఫోటోలు వంటి అనేక నిఖార్సైన విషయాలు ఉండటంతో, ఇది మానవ హక్కులకు విరుద్ధమని కార్మిక సంఘాలు, పౌర హక్కుల సంఘాలు తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. దీంతో సింగరేణి విజిలెన్స్ విభాగం తీరుపై సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

### పైరవీ, అవినీతిని అంతమొందించేందుకు ..

గత కొంతకాలంగా సంస్థలో బలంగా పేరుకుపోయిన పైరవీ, అవినీతిని అంతమొందించేందుకు సింగరేణి యాజమాన్యం అహర్నిశలు శ్రమిస్తుంది. మెడికల్ బోర్డు, బదిలీలు అంటూ కొందరూ పైరవికారులు విచ్చలవిడిగా కార్మికుల వద్ద నుండి వసుళ్ళకు పాల్పడుతున్నారు. దీంతో ఇది సంస్థ కీర్తికి భంగం కలిగించే అంశంగా మారింది. ఈ నేపధ్యం లోనే యాజమాన్యం ఈ విషయంపై కఠినంగా వ్యవహరిస్తోంది. అనుమానం ఉన్న వ్యక్తులపై ప్రత్యేక విచారణలు చేపడుతుంది. దీనికి తోడు ఏసీబీ, పోలీస్ సహకారం తీసుకుంటూ ముందుకు సాగుతుంది. ఇందులో భాగంగానే సంస్థ విజిలెన్స్ విభాగం కూడా తమ స్థాయిలో విచారణ జరుపుతుంది. అనుమానం ఉన్న కొందరు అధికారులు, ఉద్యోగుల పై ప్రత్యేక దృష్టి సారిస్తు.. విలువైన సమాచారాన్ని సేకరిస్తుంది. ఇలా సేకరిస్తున్న క్రమంలోనే వారి వద్ద నుండి మొబైల్ ఫోన్లను ఎటువంటి అధికారిక అనుమతులు లేకుండా తీసుకోవడం, అందులో నుంచి పూర్తి డేటా సేకరించడం ఇప్పుడు వివాదాస్పదంగా మారింది. వాస్తవానికి నేటి సమాజంలో మొబైల్ ఫోన్ అన్నది ఆ వ్యక్తికి సంబంధించిన పూర్తి వ్యక్తిగత అంశంగా మారింది. అందులోనే కీలక సమాచారాలు, ఆధారాలు, స్నేహితులతో చాటింగ్, కుటుంబీకులతో ఇతర వ్యవహారాలు అన్ని కలగలిపి ఉంటాయి. దీనిని విజిలెన్స్ అధికారులు తీసుకోవడం ఆ వ్యక్తి యొక్క వ్యక్తిగత స్వేచ్ఛను హరించడమే అవుతుంది.

### ఫిర్యాదు చేసిన ఇల్లందు ఉద్యోగి..

ఓ అనుమానంలో భాగంగా సింగరేణి విజిలెన్స్ అధికారులు ఇల్లందు ఏరియాకు సంబంధించిన ఓ ఉద్యోగి వద్ద నుండి ఎటువంటి ముందస్తు నోటీసులు లేకుండా ఫోన్ తీసుకున్నారు. అయితే దీనినీ ఆ ఉద్యోగి తీవ్రంగా ఖండించాడు. పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు సైతం చేశాడు. దీంతో ఈ విషయం ఇప్పుడు బహిర్గతమైంది. అయితే గతంలో కూడా విజిలెన్స్ అధికారులు ఇలాంటి ధోరణినే ప్రదర్శించారని తెలుస్తోంది. ఇదే తరహా అనుమానంతో హెడ్ ఆఫీస్ లోనీ పిఎం వింగ్ విధులు నిర్వహిస్తున్న ఇద్దరూ డీజీఎం స్థాయి అధికారుల నుండి కూడా మొబైల్ ఫోన్లు లాక్కున్నట్టు సమాచారం. సంస్థకు నిస్వార్థమైన సేవలు అందిస్తున్న .. అనవసరమైన ఆరోపణలతో యాజమాన్యం ఈ విధంగా వ్యవహరించడం పట్ల కొందరు అధికారులు కొంత మనస్థాపానికి గురవుతున్నారు. దీంతో విజిలెన్స్ ఆధికారులు అసలు దాడుల్లో ప్రామాణిక విధానాలు పాటిస్తున్నారా..?, ఉద్యోగుల గోప్యతను కాపాడుతున్నారా..?, విచారణ పేరుతో శ్రామికులపై ఆమోఘ అధికారం చూపుతున్నారా..? వంటి అనేక ప్రశ్నలు సింగరేణియులను కలవరపెడుతున్నాయి. ఇప్పుడు ఈ చర్యలు సింగరేణి సౌరభ్యాన్ని, యాజమాన్య కీర్తిని మసకబార్చేలా ఉన్నాయి. ఇప్పటికే దీనిపై ఉద్యోగులు వ్యతిరేకిస్తున్న విషయంపై సంస్థ విజిలెన్స్ అధికారులు, యాజమాన్యం ఎలా సమర్థించుకుంటారో వేచి చూడాలి మరి.

### విజిలెన్స్ అధికారులకు.. అధికారం ఉందా..?

సంస్థ విజిలెన్స్ అధికారులకు మొబైల్ స్వాధీనం చేసే అధికారం ఉందా..? అనే ప్రశ్ననే ఇప్పుడు సింగరేణి ఉద్యోగులలో మనుసులలో మెదులుతున్న ప్రశ్న .. అయితే ఈ అంశం పై ప్రజాజ్యోతి ఓ సీనియర్ అడ్వకేట్ ను సంప్రదించగా .. సాధారణంగా కంపెనీ అంతర్గత విజిలెన్స్ శాఖ.. కంపెనీ ఆస్తుల రక్షణ, అవినీతి నిరోధక చర్యల కోసం మాత్రమే పని చేస్తుంది. కానీ వ్యక్తిగత ఆస్తిగా పరిగణించే వ్యక్తుల మొబైల్ ఫోన్లను స్వాధీనం చేయడానికి వారికి ఎలాంటి హక్కు లేదని తెలిపారు. చట్టపరంగా ఇది స్పష్టంగా మానవ హక్కుల ఉల్లంఘన కిందికి వస్తుందని అన్నారు. విజయవంతమైన విచారణకు కావలసిన సమాచారం కోసం.. ఉద్యోగి అనుమతి లేకుండా మొబైల్ ను స్వాధీనం చేయడం భారత సమాచార సాంకేతిక చట్టం (ఐటి యాక్ట్ , 2000), భారత ఫౌండేషన్ రైట్స్ చట్టాలు, మరియు ఆర్టికల్ 21 – రైట్ టు ప్రైవసీ ను ఉల్లంఘించే చర్యగా పరిగణించబడుతుందన్నారు. జ్యుడీషియల్ ఆదేశం లేకుండా మొబైల్ స్వాధీనం చేయడం నేరపూరిత చర్యగా పరిగానిన్చాబడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు .

# పిఓ మాస్టర్ మైండ్ ...!

- గిరి బిడ్డల విద్యా ప్రగతికి
- ఉద్దీపకం బుక్స్ సక్సెస్
- రెండవ విడత బుక్స్ రిలీజ్
- పిఓ రాహుల్ పై ప్రశంసల జల్లు



**భద్రాచలం ,జూలై 6,ప్రజాజ్యోతి :** భద్రాచలం ఐటీడీఏ పిఓ రాహుల్ ది మాస్టర్ మైండ్ అనే చెప్పవచ్చు. గిరిజన ప్రాథమిక విద్యపై ఆయన స్ట్రాంగ్ ఫోకస్ పెట్టారు. ఈ దశలోనే సరైన పునాదులు పడాలని సమాలోచనలు జరిపారు. తత్ఫలితమే నూతన పుస్తకాల ఆవిష్కరణ. తొలి దశలో ప్రవేశపెట్టిన ఉద్దీపకం పుస్తకాలు భారీ సక్సెస్ అవ్వటంతో రెండవ దశ పుస్తకాలు రెడీ చేసి రిలీజ్ చేశారు. ఆదివారం నాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పర్యటనలో ఉన్న తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మాత్యులు పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి, అంతకు ముందు రోజు గిరిజన సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శరత్ తో కలిసి హైదరాబాదులో ఉద్దీపకం –2 బుక్స్ విడుదల చేశారు. ఇవి ఇక పిల్లలకు అందుబాటులోకి రానున్నాయి.

### ఉద్దీపకం పుస్తకాలు సక్సెస్

భద్రాచలం ఐటీడీఏ పరిధిలోని ఆశ్రమ పాఠశాలల్లో ప్రాథమిక స్థాయిలో గిరిజన బాలబాలికల ఉజ్వల భవిష్యత్తుకు భద్రాచలం ఐటీడీఏ పీవో రాహుల్ ఐఏఎస్ ఇదివరకే ఉద్దీపకం–1 వర్క్ బుక్కులను అందుబాటులోకి తెచ్చిన విషయం తెలిసిందే.గిరిజన విద్యాసంస్థల్లో ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెట్టిన నేపథ్యంలో పిల్లలు చదువులో వెనుకబడి పోకుండా ఉండేందుకు పిఓ భారీగా కసరత్తులు చేశారు. కాస్త కష్టతరంగా ఉండే ఇంగ్లీషు,గణితంపై గిరిజన పిల్లలు పట్టు సాధించేందుకు 3,4,5 తరగతుల పిల్లలకు నిష్ణాతులైన ఉపాధ్యాయులచే ఉద్దీపకం పేరున పుస్తకాలను తయారు చేయించారు.
వీటిని అందుబాటులోకి తీసుకురావడంతో గిరిజన పిల్లలు ఆయా సబ్జెక్టులో చక్కగా రాణిస్తున్నారు. పునాది స్థాయిలోనే గట్టి విద్యను గిరిజన పిల్లలకు అందజేస్తున్నారు. కూడికలు,తీసివేతలు, గుణకారాలు, భాగాహారాలు తదితర వాటిని సులువుగా నేర్పిస్తున్నారు. పిల్లలు కూడా ఆయా సబ్జెక్టుల్లో పట్టు సాధిస్తున్నారు. ఇంగ్లీష్ భాషపై కూడా నైపుణ్యాలను పెంపొందించుకుంటున్నారు. ఈ క్రమంలో ఈ ప్రయోగం సక్సెస్ కావడంతో ఈ సంవత్సరం ఒకటవ తరగతి నుండి ఏడవ తరగతి వరకు చదువుతున్న గిరిజన విద్యార్థినీ విద్యార్థులకు, ఐటీడీఏ పీవో రాహుల్ ఉద్దీపకం –2 బుక్స్ కూడా రూపొందించి వాటిని పిల్లలకు అందుబాటులోకి తీసుకొచ్చారు. ఇది గిరి బిడ్డలకు ఎంతగానో ఉపకరించనున్నాయి.
భద్రాచలం ఐటీడీఏ పరిధిలో గిరిజన విద్యాసంస్థల్లో ఇప్పటికే కెరీర్ గైడెన్స్ ప్రోగ్రాముసు రూపొందించి అమలు చేసి రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థల్లో అమలుకు ఆదర్శంగా నిలిచిన భద్రాచలం ఐటిడిఏ పిఓ రాహుల్ ఉద్దీపకం పుస్తకాల ప్రయోగంలో కూడా భారీ సక్సెస్ సాధించారని చెప్పవచ్చు. గిరిజన సంక్షేమ శాఖ అధికారులు పిఓ రాహుల్ నూతన పుస్తకాల రూపకల్పన పట్ల తీసుకున్న చర్యలను ప్రశంసిస్తున్నారు

# ప్రజా సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

- ఇందిరమ్మ ఇండ్లతో ప్రజల్లో ఆనందం
- ఇచ్చిన ప్రతి ఒక్క హామీ అమలు
- కొండ్రు భద్రయ్య కుటుంబానికి భరోసా





**ఇల్లందు, జులై 6, ప్రజాజ్యోతి :** రాష్ట్ర ప్రజల ఆశీర్వాదాలతో ఏర్పడిన ప్రజా ప్రభుత్వంలో ప్రజా సంక్షేమమే ప్రధాన లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం మున్సిపాలిటీ పరిధిలోని లేక్ పార్క్ వద్ద గల మంత్రి పొంగులేటి అభిమాని కొండ్రు భద్రయ్య ఇటీవల మృతిచెందగా వారి స్వగృహానికి వెళ్లి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, వారి కుటుంబాన్ని పరామర్శించి, కుటుంబానికి నేను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లతో ప్రజల్లో ఆనందం వ్యక్తమవుతుందన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి ఒక్క హామీని తప్పనిసరిగా అమలు చేస్తామని పేర్కొన్నారు. వచ్చే నెల నుంచి పింఛన్లు పెంచడం జరుగుతుందని తెలిపారు. ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరిగిందని, మొదటి విడతలో మంజూరు కానీ అర్హులైన లబ్ధిదారులు నిరుత్సాహ పడాల్సిన అవసరం లేదని, రెండవ విడుదల తప్పనిసరిగా మంజూరు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ శ్రేణులు ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వారిని మరింత చైతన్య పర్చాలని సూచించారు. ప్రభుత్వంపై ప్రజల్లో వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక ప్రతిపక్ష పార్టీలు జీర్ణించుకోలేకపోతున్నాయని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య, ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి, మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇంచార్జ్ తుంబురు దయాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు మండల రాము, మడుగు సాంబమూర్తి, భోళ్ల సూర్యం, చిల్లా శ్రీనివాస్, పట్టణ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు దొడ్డ డానియల్, పులి సైదులు, మాజీ మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ యదళ్ల పల్లి అనసూయ, నాయకులు జాఫర్, గందె సదానందం, కాకటి భార్గవ్, బండి ఆనంద్, డి. శివ, మెరుగు కార్తీక్, ప్రసన్న కుమార్, మాజీ ప్రజాప్రతినిధులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వికలాంగుడి సొంతింటి కలను సాకారం చేసిన ఇందిరమ్మ ఇల్లు పథకం



**పాల్వంచ(రూరల్), జూలై 06,ప్రజా జ్యోతి:** ఇందిరమ్మ ఇల్లు పథకం కింద ఒక వికలాంగుడి కుటుంబంలో వెలుగు లు నింపాయి,పాల్వంచ మండలం లక్ష్మీదేవిపల్లి ఎస్ గ్రామ పంచాయతీ కి చెందిన బొల్లి రాము వికలాంగుడు. నిరుపేద అయినప్పటికీ స్వయం ఉపాధి తో జీవనం సాగిస్తున్నాడు.ఉన్నకాస్త స్థలంలో ఇల్లు నిర్మించుకోవాలని కలలు కంటున్నాడు.ఇందిరమ్మ ఇండ్ల పథకం అతని కలలని సాకారం చేసింది.ఈ సాధారణంగా బొల్లి రాముకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తూ అదివారం కొత్తగూడెం క్లబ్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపీడీఓ విజయ్ భాస్కర్ రెడ్డి,పంచాయతీ కార్యదర్శి వంశీ కృష్ణ,ఇంచార్జ్ ఎంపీవో చెన్నకేశవ మంజూరు పత్రం అందజేశారు.

## ఈనెల 13న యాదగిరి గుట్ట పుణ్యక్షేత్ర దర్శనికి బస్ ఏర్పాటు



**ఇల్లందు, జులై 6, ప్రజాజ్యోతి:** ఈనెల 13న ఇల్లందు నుంచి యాదగిరి గుట్ట లక్ష్మీనరసింహ స్వామి, స్వర్ణగిరి వెంకటేశ్వర స్వామి దర్శనానికి బస్సు ఏర్పాటు చేయ డం జరిగిందని ఆర్టీసీ ఖమ్మం రీజినల్ మేనేజర్ సరి రామ్ తెలిపారు. ఆదివారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ డీలక్స్ బస్సు ఇల్లందు నుంచి మహబూబాబాద్, తొర్రూరు, జనగాం మీదుగా యాద గిరి గుట్టకు చేరుకొని దర్శనం అనంతరం స్వర్ణగిరి వెంకటేశ్వర స్వామి దర్శనం పూర్తి అయ్యాక తిరిగి రాత్రి 10 గంటలకు ఇల్లందు చేరుకుంటారని పేర్కొన్నారు. పెద్దలకు రూ. 840, పిల్లలకు చార్జి రూ. 440 ఛార్జి అని అన్నారు. TGSRTCBUS.IN ఆన్లైన్ రిజర్వేషన్ చేసుకోవచ్చని తెలిపారు. ఈ అవకాశాన్ని భక్తులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు 9136446666,9866159829, 9346728893 నెంబర్లలో సంప్రదించాలన్నారు.

## సార్వత్రిక సమ్మె జయప్రదం చేయండి



**బూర్గంపహాడ్, జూలై 6 (ప్రజా జ్యోతి ):** జూలై 9న దేశవ్యాప్తంగా నిర్వహించే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. ఆదివారం సారపాక సీపీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర బీజేపీ ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక, ఉద్యోగ వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలని, కార్మిక లేబర్ కోడ్లను రద్దు చేయాలని, ఇతర కార్మిక, కర్షక, ఉద్యోగ సమస్యల పరిష్కారానికి చేపట్టిన సమ్మెను విజయవంతం చేసేందుకు భారీగా సమ్మెలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పూలపెల్లి సుధాకర్రెడ్డి, సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా నాయకులు బి. మల్సూర్, సీపీఎం మండల కమిటీ సభ్యులు కనకం వెంకటేష్, ఎస్.అబిదా, కార్మిక నాయకులు పాషా, కందాల వెంకటరెడ్డి, రిక్షా కార్మిక నాయకులు రాంబాబు పాల్గొన్నారు.

## నేడు మండలంలో ఎమ్మెల్యే పాయం పర్యటన

**బూర్గంపహాడ్, జూలై 6 (ప్రజా జ్యోతి ):** బూర్గంపహాడ్ మండలంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సోమవారం పర్యటించనున్నారు.ఉదయం 9 గంటలకు మండలంలో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లను ఆయన ప్రారంభించనున్నారు. కృష్ణసాగర్, ముసలిమడుగు, లక్ష్మీపురం, నకిరిపేట, టేకుల చెరువులో సీసీ రోడ్లను ఆయన ప్రారంభిస్తారు.

## గిరిజన ప్రజావాణి వాయిదా



**అశ్వారావుపేట, జూలై 06, ప్రజాజ్యోతి :** నేడు అశ్వారావుపేట ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించనున్న గిరిజన ప్రజావాణి( దర్బార్) అనివార్య కార ణాల వలన వాయిదా వేయటం జరిగిందని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి బి .రాహు ల్ తెలిపారు. ఆదివారం పత్రికలకు విడుదల చేసిన ఓ ప్రకటనలో ఆయన మాట్లాడుతూ నేడు సోమవారం అశ్వారావుపేట ఎంపీడీవో కార్యాలయంలో గిరిజన సమస్యలపై గిరిజన ప్రజవాణి( దర్బార్) నిర్వహించనున్నామని తెలిపా మని కానీ అనివార్య కారణాలవల్ల వాయిదా వేస్తున్నామని మరలా ఎప్పుడు నిర్వహించేది తేదీ త్వరలో తెలియజేస్తామన్నారు. ఆదివాసి గిరిజ నులు ఎవరు దరఖాస్తులు ఇచ్చేందుకు అశ్వారావుపేట రావొద్దన్నారు. భద్రాచ లం ఐటిడిఏ కార్యాలయంలో గిరిజన దర్బార్ యధావిధిగా కొనసాగుతుందన్నారు.

## జనతా చిల్డ్రెన్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య సేవలు



**టేకులపల్లి, జూలై 06, ప్రజాజ్యోతి:** మండలంలోని టేకులపల్లి ప్రైమరీ స్కూల్ నందు హెల్త్ క్యాంప్ జనని హాస్పిటల్ డాక్టర్ దేవేందర్,డాక్టర్ సునీత ఆధ్వర్యంలో ఆదివారం చిన్నపిల్లలకు హెల్త్ చెకప్ చిన్నపిల్లలకు ఉచిత వైద్య సేవలు అందించారు.ఈ ఉచిత వైద్య శిబిరంలో 50 మంది పైగాచిన్న పిల్లలకు చెకప్‌లు నిర్వహించి మందులు అందజేశారు. జనతా చిల్డ్రన్స్ హాస్పటల్ నందు ఉచిత ఆరోగ్యశ్రీ చే అప్పుడే పుట్టిన పిల్లల దగ్గర నుండి 18 సంవత్సరాల పిల్లల వరకు వైద్యం అందించబడుతుంది అని వారు తెలిపారు. కావున ఈ అవకా శాన్ని సద్వినియోగపర్చుకోవాలనీ గ్రామస్తులకు డాక్టర్ దేవేందర్, సునీత తెలిపారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో యెలుగూరి నగేష్ కుమార్ జన్మదిన వేడుకలు





**ఇల్లందు, జులై 6, ప్రజాజ్యోతి:** ఆర్యవైశ్య మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి యెలుగూరి నగేష్‌కుమార్ పుట్టినరోజు వేడుకలు ఆదివారం ఇల్లందు వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శ్రీ కోట మైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజ లు నిర్వహించి, ఇల్లందులోని ప్రభుత్వ ఆసుపత్రిలో యెలుగూరి నగేష్‌కుమార్, డాక్టర్ చరిష్మాలతో కలిసి సుమారుగా 50 మంది రోగులు, బాలింతలు, వృద్ధులు, చిన్నారులు, వైద్యశాల పారిశుధ్య కార్మికులకు పాలు, పండ్లు, బ్రెడ్ పంపిణి చేశారు. అనంతరం వైద్యశాల ఆవరణంలో మూడు మొక్కలను నాటారు. ఈ సందర్భంగా నగేష్ కుమార్ మాట్లాడుతూ ఇన్ని పుట్టినరోజులలో ఈ రోజు జరుపుకున్న పుట్టిన రోజు నాకు చాలా సంతృప్తినిచ్చిందన్నారు. ఇది వరకు జరుపుకున్న పుట్టినరోజును కుటుంబ సభ్యులు, స్నేహితుల మధ్యలో జరుపుకునేవాడినని, ఈసారి ప్రత్యేకంగా నా పుట్టినరోజు వేడుకను వాసవి క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించి, ప్రభుత్వ వైద్య శాలలో రోగులకు పాలు, పండ్లు, బ్రెడ్ లను అందజేయడం సంతోషకరమన్నారు. తనకు ఇలాంటి పుట్టినరోజు వేడుకలు జీవితాంతం గుర్తుండిపోయేలా నిర్వ హించిన ఇల్లందు వాసవి క్లబ్ బాధ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో వాసవి క్లబ్ అధ్యక్షుడు బోనగిరి రవి కిరణ్, ప్రధాన కార్యదర్శి కటకం సత్యేంద్ర కుమార్, కోశాధికారి తీర్ధాల నాగరాజు, వాసవి క్లబ్ జోన్ చైర్మన్ వీఎన్. కెసీజిఎఫ్ పుల్లూరు సతీష్‌కుమార్, డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం ఆఫీసర్స్ వీఎన్. కెసీజిఎఫ్ యెలుగూరి మధు బాబు, వీఎన్. కెసీజిఎఫ్ సైఫా రాజశేఖర్, పర్మినెంట్ ప్రాజెక్టు ఇంచార్జ వీఎన్. కెసీజిఎఫ్ జొన్నల ఉపేంద్రనాథ్ గుప్తా, హరి హర క్షేత్ర ఆలయ కమిటీ డైరెక్టర్ కందే రమేష్, ఆర్యవైశ్య మహాసభ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి పల్లెర్ల చంద్రశేఖర్, మండల అధ్యక్షుడు ప్రొద్దుటూరి నాగేశ్వరరావు, ఆర్యవైశ్య పెద్దలు రాచర్ల వెంకటేశ్వర్లు, వాసవి క్లబ్ కార్యవర్గ సభ్యులు బోనగిరి రమేష్, మైలవరపు బసవయ్య, రామిడి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# గని ప్రమాద అమరులకు శ్రద్ధాంజలి





**ఇల్లందు, జులై 6, ప్రజాజ్యోతి :** సింగరేణి సంస్థ ఇల్లందు 24 ఏరియాలో మొహర్రం రోజున స్టట్ ఇంక్లైన్ గని ప్రమాదంలో మరణించిన అధికారులు, ఉద్యోగులకు జియం వీసం. కృష్ణయ్య, అధికారులు ఆదివారం శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా జియం మాట్లాడుతూ 1938వ సంవత్సరం ఇల్లందులో దాదాపు 37 మంది పురుషులు, 6 గురు మహిళా ఉద్యోగులు మొత్తం 43 మంది మృతి చెందారన్నారు. అందులో భాగంగా ప్రతి ఏటా వారి జ్ఞాపకార్థం మొహరం రోజున గని ప్రదేశంలో సంస్మరణ సభ నిర్వహించి శ్రద్ధాంజలి ఘటిస్తామని పేర్కొన్నారు. నాడు వారు వేసిన బాటలు నేటి భావితరానికి నాంది అయ్యాయని, 1886లో డా.కింగ్ అనే భూగర్భ శాస్త్రవేత్త ఇల్లందు పరిసర ప్రాంతాల్లో బొగ్గు నిక్షేపాలు ఉన్నాయని కనుగొనడం జరిగిందన్నారు. అప్పుడు ఉన్న బ్రిటీషర్స్ దక్కన్ కంపెనీ పేరా 1889లో ఇక్కడ బొగ్గు బావులు త్రవ్వడం ప్రారంబించి మొట్టమొదటిసారిగా సింగరేణిలో 59,671 టన్నుల బొగ్గును ఉత్పత్తి చేస్తూ 49 ఏళ్ళు పనిచేస్తూ ఉన్న క్రమంలో దురదృష్టవశాత్తు 1938 మార్చి 12న ఒక పెద్ద ప్రమాదం సంభవించిందని తెలిపారు. అనాడు ఈ బ్రిటిషర్స్ కింగ్ సీం ద్వారా చక్కటి నాణ్యమైన బొగ్గును తీస్తూ వస్తున్న సమయంలో ఒక ప్యానల్ స్టట్ ఇంక్లైన్ కు దగ్గరగా 100 మీటర్ల లోతులో ఉన్నదానిని 1937లో ప్రారంభించి 9 నెలలుగా పనిచేస్తున్నారని, ఆ సమయంలో ఈ సాండ్ స్టోవింగ్ లేటెస్ట్ టెక్నాలజీ లేక కేవలం కేవింగ్ మెథడ్ ద్వారా పనిచేయడం జరిగిందని పేర్కొన్నారు. ఐసోలేషన్ గోడలు కట్టడం కొరకు అక్కడ ఉన్న షెల్ బొగ్గు పెల్లలతో గోడలు నిర్మించడం కొరకు పైనుండి బోర్వెల్ వేసి దాని ద్వారా మట్టి నీరు పంపించి గోడలు నిర్మించే ప్రక్రియ జరుగుతున్న సమయంలో 1938 మార్చి 12న దాదాపు రాత్రి 11 గంటలకు ఈ ప్రదేశంలో ఉన్న గనుల మేనేజర్ ఆర్ఎల్ యాండ్రూస్ ఆధ్వర్యంలో పని జరుగుతున్న తరుణంలో అక్కడ ఒక పెద్ద బండ కూలి విషవాయువులతో పడిపోవడం జరిగిందన్నారు. అదే సమయంలో అక్కడ పనిచేస్తున్న అధికారులు, ఉద్యోగులు వెంటనే వెలువడిన విషవాయువుని పీల్చడం ద్వారా ప్రాణాలు కోల్పోవడం జరిగిందని తెలిపారు. ఈ నేపథ్యంలో సింగరేణి వ్యాప్తంగా యాజమాన్యం మొహర్రం పండుగ రోజున సెలవు దినంగా, ఇల్లందు ఏరియాలో శుక్రవారం వారాంతపు సెలవు దినంగా ప్రకటించిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏజియం (ఐడి) యం.గిరిధరరావు, ఏరియా ఇంజనీర్ నరసింహ రాజు, డిజియం (పర్సనల్) అజ్మీరా తుకారాం, డిజియం (సివిల్) రవి కుమార్, డిజియం (వర్క్ షాప్) నాగ రాజు నాయక్, అధికారులు రామదా స్, అంజి రెడ్డి, శివ కుమార్, ఎన్. సతీష్, అజయ్, ఇల్లందు అధికారుల సంఘం అధ్యక్షుడు శివప్రసాద్, గు ర్తింపు సంఘం బ్రాంచ్ కార్యదర్శి యం డి. నజీర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## జూనోసిస్ వ్యాధి వ్యాప్తిని నివారించాలి

- పెంపుడు జంతువులు పట్ల బాధ్యతాయుతమైన ప్రవర్తన అవసరం.. లక్కినేని నరేంద్రబాబు లైన్స్ క్లబ్ అధ్యక్షులు
- జూనోసిస్ డే సందర్భంగా లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పెంపుడు జంతువులకు యాంటీ రాబిస్ టీకాలు




**అశ్వారావుపేట, జూలై 06, ప్రజాజ్యోతి:** జూనోసిస్ వ్యాధి వ్యాప్తిని నివారించాలని, జంతు ప్రేమికులకు పెంపుడు జంతువుల పట్ల బాధ్యతమైన ప్రవర్తన అవసరమని లైన్స్ క్లబ్ అధ్యక్షులు లక్కినేని నరేంద్రబాబు అన్నారు. జూనోసిస్ డే సందర్భంగా పెంపుడు జంతువులకు లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పశు వైద్య సహాయ సంచాలకులు కే ప్రదీప్ కుమార్ సారథ్యంలో సిబ్బంది ఉచిత యాంటీ రాబిస్ టీకా శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 50 పెంపుడు జంతువులకు ఉచితంగా టీకాలు వేశారు .అనంతరం లైన్స్ క్లబ్ అధ్యక్షులు నరేంద్ర మాట్లాడుతూ జంతువుల నుండి మానవులకు వ్యాప్తి చెందే జునోటిక్ వ్యాధులపై జంతు ప్రేమికులు అవగాహన కలిగి ఉండాలని ఈ వ్యాధిని నివారణకు పశు వైద్య సంచాలకుల సహకారం తీసుకుంటూ బాధ్యతగా వ్యవహరించాలన్నారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ కార్యదర్శి బి. సూర్యారావు, కోశాధికారి జె. బ్రహ్మరావు, లైన్స్ క్లబ్ సీనియర్ సభ్యులు యూఎస్ ప్రకాష్ రావు, మల్లికార్జునరావు, రమేష్, దుర్గారావు, పశు వైద్య సిబ్బంది బాబ్జి కుమార్, కే దుర్గాభవాని, సిహెచ్ నాగేంద్ర ,తదితరులు పాల్గొన్నారు.

## వేరువేరు రోడ్డు ప్రమాదంలో మరణించిన కుటుంబాలను పరామర్శించిన మంత్రి పొంగులేటి





**టేకులపల్లి,జూలై06, ప్రజాజ్యోతి :** మండలంలోని సులానగర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ వైస్ ఎంపీపీ,ఎంపీటీసీ ఉండేటి ప్రసాద్, మాజీ సర్పంచ్ అజ్మీర బుజ్జి– శివ కుమారుడు అజ్మీర అశోక్ లు వేరువేరు రోడ్డు ప్రమాదాలలో మరణించిన విషయం తెలుసుకొని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే కోరం కనకయ్య లు బాధిత కుటుంబాలను ఆదివారం పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజవర్గ నాయకులు కోరం సురేందర్– ఉమా, మండల అధ్యక్షులు భూక్య దేవనాయక్,నాయకులు ఈది గణేష్,పోశాలు,మధురెడ్డి, బోడ మంగీలాల్,ముచ్చా సుధాకర్,భద్రు నాయక్,చెన్నయ్య,లక్కినేని శ్యామ్, బొడ్డు అశోక్,గురవయ్య, కుమార్,మాజీ ఎంపీటీసీ శంకర్,ఊళ్ళోజి ఉదయ్, సర్దార్,నరసయ్య, బానోత్ రవి,మూడ్ సంజయ్, సరిరాం,అఫ్రోజ్, హనుమంతు,ఊకె నరేందర్, సత్యం, లకావత్ శ్రీను,కోటి,విజయ్, జానకిరాములు,శివాజీ,సుధీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ

- రోల్లపాడు కాలవలను సందర్శన





**టేకులపల్లి, జూలై 06,ప్రజాజ్యోతి:** మండలంలోని బేతంపూడి గ్రామం చెందిన ఈర్ల నాగేష్ ఇందిరమ్మ ఇండ్లు లబ్దిదారి ఇంటి భూమి పూజ కార్యక్రమానికి ఆదివారం ముఖ్య అతిది గా ఎమ్మెల్యే కోరం కనకయ్య హాజరై కార్యక్రమం నిర్వ హించారు. అనంతరం గ్రామంలోని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను సంద ర్శించారు. అనంతరం రోళ్లపాడు చెరువు కుడి,ఎడమ కాలువలను సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించి, రైతులకు పొలాలకు నీటిని పందులు లేకుండా చూసుకోవాలని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈది గణేష్, ఆత్మ కమిటీ చైర్మన్ బోడ మంగీలాల్, నాయకులు భద్రు, యాదనపల్లి బాబు, తులసిరావు, బండారి నర్సింహారావు, ఈర్ల నవీన్, అంజన్న, ఈర్ల పెద్ద వెంకటేశ్వర్లు, దొండ నర్సింహారావు, అనిల్, రేఖ శివాజీ, రమేష్, భద్రం, వీరన్న, వెంకన్న,సురేష్, రవి, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పీర్ల పండగ

- భక్తిశ్రద్ధలతో మొహరం వేడుకలు





**టేకులపల్లి,జూలై 06, ప్రజాజ్యోతి:** మొహరం పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం టేకులపల్లి మండల వ్యాప్తంగా హిందూ, ముస్లింలు కలిసి సమైక్య భావంతో పీర్ల వేడుకలు ఘనంగా నిర్వహించారు . మండలంలోని మూడు తండా, బోడులో ప్రత్యేక ప్రార్ధనలు, ఉపవాస దీక్ష చేసి నమాజ్ అనంతరం విరమిస్తారు, ప్రధానంగా గ్రామ వీధుల్లో పీరీలతో సందడి చేస్తారు, యువత, పిల్లల కేరింతల నడుమ నృత్యాలు చేశారు. పలువురు భక్తులు పానకాలు చేసి పంచారు,పీర్లను ఊరేగించడంతోపాటు చక్కర చదివింపులు చేసి మొక్కులు తీర్చుకున్నారు.ఈ కార్యక్రమంలో మూడ్ బిచ్చు, మూడ్ రమణ, మూడ్ రమేష్, మూడ్ రాజ్ కుమార్, మూడ్ కృష్ణ,మూడ్ గణేష్,గుగులోత్ నాగేశ్వరరావు, హుస్సేన్, సైదులు, రమేష్,లోకేష్, శేఖర్, చందు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు



**ఇల్లందు, జులై 6, ప్రజాజ్యోతి :**భారతీయ జనసంఘ్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు శ్యాం ప్రసాద్ ముఖర్జీ 124వ జయంతి వేడుకలను ఆదివారం బీజేపీ ఇల్లందు మండల అధ్యక్షుడు భట్టు రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఇల్లందు ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు, బ్రేడ్ ప్యాకెట్లను అందజేయడం జరిగింది. అనంతరం మండల పరిధిలోని వివిధ బూత్ లలో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా భట్టు రమేష్ మాట్లాడుతూ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ, ప్రముఖ జాతీయవాద నేతలలో ముఖ్యుడని, 1951లో భారతీయ జనసంఘ్ పార్టీ స్థాపించిన ముఖర్జీ ఆధునిక హిందుత్వ, హిందూ జాతీయవాదాన్ని ప్రగాఢంగా విశ్వసించాడని పేర్కొన్నారు. హిందూ మహాసభ, రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ సభ్యుడైన శ్యాం ప్రసాద్ ముఖర్జీ, జనసంఘ్ ను స్థాపించి దేశంలో తొలి హిందూవాద రాజకీయ పార్టీని స్థాపించిన నేతగా స్థానం పొందాడని, ఒకే దేశం ఒకే జెండా ఒకే రాజ్యాంగం ఉండాలని జమ్మూ కాశ్మీర్ కు స్వయం ప్రతపత్తిని కల్పించే 370 ఆర్టికల్ కు వ్యతిరేకంగా పోరాడి తన ప్రాణాలను అర్పించిన భరత మాత ముద్దు బిడ్డ డా. శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువమోర్చా కార్యవర్గ సభ్యులు సేనాపతి మురళి కృష్ణ, నాయకులు శ్రీకాంత్, పవన్, రజత్, వీరన్న, సందీప్, సతీష్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండండి

- వర్షాకాలం తగిన జాగ్రత్తలు తీసుకుంటు, అవసరమైన మందులు అందుబాటులో ఉంచుకోవాలి.. ఎమ్మెల్యే జారే
- వంద పడకల ఆసుపత్రి నిర్మాణ పనులను పరి శీలించిన ఎమ్మెల్యే జారే





**అశ్వారావుపేట, జూలై 06, ప్రజాజ్యోతి:** వర్షాలు అధికంగా కురుస్తుండటం వలన సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, అప్రమత్తంగా ఉండాలని, అవసరమైన మందులు అందుబాటులో ఉంచు కోవాలని అశ్వారావుపేట శాస నసభ్యులు జారే ఆదినారాయణ వైద్యులకు సూచించారు. ఆదివారం నియోజకవర్గ కేంద్రంలో పర్యటించిన ఆయన సామాజిక ఆరోగ్య కేంద్ర ఆవరణంలో నిర్మిస్తున్న వంద పడకల ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించి పనులపై కాంట్రాక్టర్ పలు సూచనలు చేశారు. అనంతరం ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలను డాక్టర్ లను అడిగి తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధులతో ఆసుపత్రికి వచ్చే వారి పట్ల సానుకూల దృక్పథంతో ఉంటూ మెరుగైన వైద్యం అందించాలన్నారు. అనంతరం మున్సిపాలిటీ పరిధిలో నిర్మించనున్న ఎకో పార్క్ నిర్మాణం కొరకు అటవీశాఖ నుండి తీసుకోనున్న 5 ఎకరాల భూమిలో పార్కు నిర్మాణం చేపట్టేందుకు సాధ్య సాధ్యలను పరి శీలించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తుమ్మ రాంబాబు నాయకులు జూపల్లి ప్రమోద్ అల్లాడి వెంకట రామారావు, నార్లపాటి రాములు, ఫణి తదితరులు పాల్గొన్నారు.

## 10న రామాలయంలో దమ్మక్క సేవాయాత్ర




**భద్రాచలం కల్చరల్ , జూలై 6,ప్రజాజ్యోతి :** ఆషాఢ పూర్ణిమ సందర్భంగా ఈనెల 10వ తేదీన గిరిజన ఉత్సవమైన దమ్మక్క సేవాయాత్రను వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో రమాదేవి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి ఏడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా గిరిజన ఉత్సవం దమ్మక్క సేవాయాత్రను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. 10న ఉదయం 6.30 గంటలకు దమ్మక్క చిత్రపటంతో గిరి ప్రదక్షిణ, తెలంగాణ టూరిజం వద్ద దమ్మక్క విగ్రహానికి పూజలు నిర్వహించడం, ఆలయంలో స్వామివారి కల్యాణోత్సవం జరుగుతుందన్నారు. ఈ ఏడాది గిరిజనుల సమక్షంలో వైభవంగా ములుగుజిల్లా వెంకటాపురం మండలం శ్రీవెంకటేశ్వరస్వామి దేవస్థానంలో ప్రచార రథం ద్వారా శ్రీస్వామివారి కల్యాణం నిర్వహణ, భక్తులకు ప్రసాదాలు, అన్నప్రసాదం ఉంటాయన్నారు.

## కన్నులపండువగా రామయ్యకు నిత్యకల్యాణం

- తొలి ఏకాదశి కావడంతో రామాలయానికి పోటెత్తిన భక్తులు





**భద్రాచలం, జూలై 6,ప్రజాజ్యోతి :** భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో ఆదివారం అంతరాలయంలో మూలవరులకు 108 స్వర్ణ పుష్పాలతో అర్చన అర్చకులు జరిపారు. అంతరాలయంలోని ధృవమూర్తులకు ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. ఈ అభిషేకంలో పాల్గొన్న భక్తులు మురిసిపోయారు. అర్చకులు తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాతం పలికి ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్యబలిహరణం, నిత్యపూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి నిత్యకల్యాణ మూర్తులను ప్రాకార మండపానికి తీసుకువచ్చి శాస్త్రోక్తంగా నిత్యకల్యాణం నిర్వహించారు. కల్యాణంలో పాల్గొన్న జంటలకు స్వామివారి ప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు.

### రామాలయంలో తొలి ఏకాదశి సందడి...

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో తొలి ఏకాదశి సందర్భంగా భక్తుల తాకిడి ఎక్కువైంది. తొలి ఏకాదశి కావడంతో భక్తులు పెద్దసంఖ్యలో రామయ్య దర్శనానికి రావడంతో క్యూలైన్లు బారులు తీరి కనిపించాయి. రామాలయంలో స్వామివారిని దర్శించుకుని భక్తులు ఏకాదశి పూజలు నిర్వహించారు. భక్తుల రద్దీ ఎక్కువగా ఉండటంతో క్యూలైన్లతో పాటు అన్ని కౌంటర్ల వద్ద భక్తులు బారులు తీరి కనిపించారు.

## 165 సంవత్సరాల చరిత్ర కలిగిన హజరత్ ల నిషానీలు



**లక్ష్మీదేవి పల్లి , జులై 6( ప్రజా జ్యోతి ):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం ప్రశాంతినగర్ గ్రామపంచాయతీ లోని మేషన్ కాలనీ గ్రామానికి ఏలూరు జిల్లా కుక్కునూరు మండలం తొంటిపాక గ్రామనికి చెందిన165 సంవత్సరాల చరిత్ర కలిగిన 11 హజరత్ నిషానిలను, హజరత్ నాగుల్ మీరా దర్గా, హజరత్ నైవే హైదర్ ఆశూర్ ఖానా లో అప్పగించారు. హజరత్ నిషానీలా యొక్క గొప్పతనం దీనిని మూడు తరాల వారు వేడుకలు జరిపించారు. మొదటితలం వారు –బికార్ సాబ్ , రెండో తరం వారు –సత్తర్ సాబ్ , మూడో తరం వారు –బాజే , మీరు తర్వాత నుండి అనగా గత తొమ్మిది సంవత్సరాలుగా మొహరం వేడుకలు జరపకుండా సాహెబ్ గార్ల నిషానిలను చెట్టుపైనే ఉంచినారు. అయితే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం ప్రశాంత్ నగర్ గ్రామపంచాయతీ మేషన్ కాలనీ గ్రామానికి చెందిన మాలిక్ శివ, సాదార్ కమిటీ సభ్యులకు ఈ సంవత్సరం 2025 నా 11 హజరత్ నిషానిలను అప్పగించడం జరిగింది. ఈ 11 హజరత్ నిషానిలను నాగోల్ మీద దర్గా, హజరత్ నావేహైదర్ ఆశుర్ ఖానా లకు అప్పగించడం వలన అంగరంగ వైభవంగా మొహరం వేడుకలు ఘనంగా జరుగుతున్నాము అని మాలిక్ శివ కమిటి సభ్యులు చెబుతున్నారు.

## చల్లంగా చూడు తల్లి ...

- తెలంగాణ సంస్కృతికి అద్దం పట్టే బోనాలు
- మానవ జీవనవిధానానికి బోనాలు పండగ ప్రతీక... సోమిని శివశంకర ప్రసాద్ నాయకపోడు జిల్లా అధ్యక్షుడు
- అంగరంగ వైభవంగా అమ్మవార్లకు బోనాల సమర్పణ





**అశ్వారావుపేట, జూలై 06, ప్రజాజ్యోతి:** సకలజనులను చల్లంగా చూడు తల్లి అంటూ అమ్మవారికి భక్తులతో పాటు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయకుడు అధ్యక్షులు సోమిని శివశంకర ప్రసాద్ ఆదివారం బోనాలు సమర్పించారు. ఆషాడమాసంలో ఈ బోనాలు పండుగను రాష్ట్రంలోని ప్రతి పల్లె, పట్నం అనే తేడా లేకుండా ఆనందంగా జరుపుకుంటారు. మండలంలోని వేదాంతపురంతో సహా పలు గ్రామాలలో బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. వేదాంతపురం అటవీ ప్రాంతంలో స్వయంభువు కొలువుతీరి ఉన్న శ్రీ వనదుర్గ దేవికి వేదాంతపురం భక్త బృందం ఆధ్వర్యంలో మహిళలు పెద్ద ఎత్తున బోనాలను ఎత్తుకొని మేళ తాళాలతో అంగరంగ వైభవంగా బోనాల వేడుక నిర్వహించారు. ఈ సందర్భంగా శివ శంకర్ ప్రసాద్ మాట్లాడుతూ ఆషాడ బోనాల పండుగ అంటే గ్రామదేవతగా అమ్మవారిని పూజించే పండుగని కొత్త కుండలో భోజనం వండి ప్రదర్శనగా వెళ్లి గ్రామదేవతలకు భక్తి ప్రవర్తలతో ఊరేగింపుగా అమ్మవారి ఆలయాలకు తరలివెళ్లి బోనాలు సమర్పిస్తామన్నారు.

## పెద్దపులి సంచారం

- గ్రామస్తులు తస్మాత్ జాగ్రత్త



**పాల్వంచ(రూరల్),జూలై 06,ప్రజా జ్యోతి:**పాల్వంచ మండలం పాండు రంగాపురం లో పెద్ద పులి సంచరించినట్లుగా గ్రామ రైతులు తెలిపారు.పనికి వెళ్లినటువంటి రైతులు సుమారు ఇరవై మంది కూలీలు తెలిపిన వివరాల ప్రకారం మధ్యాహ్నం సమయంలో వర్షం కురుస్తున్నప్పుడు.చెట్టు కింద నుంచున్నటువంటి రైతు,కూలీలకు పెద్దపులి అటుగా వెళ్లడం గమనించి కేకలు వేశారు.పెద్దపులి కేకలు విన్నీ భయంతో దట్టమైనటువంటి అడవి పొదల్లోకి వెళ్లినట్టుగా కూలీలు తెలిపారు.అదేవిధంగా ఫారెస్ట్ డిపార్ట్మెంట్ కి సమాచారం ఇచ్చినట్టుగా తెలిపారు.ఏది ఏమైనా సంచనించేది పెద్దపులిన ఖచ్చితమైన సమాచారం ఫారెస్ట్ డిపార్ట్మెంట్ వాళ్లు దగ్గర నుండి సమాచారం రావాల్సి ఉంది.అటుగా వెళ్లే గ్రామస్తులు రైతులు కూలీలు జాగ్రత్తగా ఉండవలసిన అవసరం ఉందని తెలిపారు.

## మంత్రి, ఎమ్మెల్యేలకు ఘన సన్మానం



**ఇల్లందు, జులై 6, ప్రజాజ్యోతి :** ఇల్లందు పర్యటనకు వచ్చిన రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే కోరం కనకయ్యలను ఆదివారం మంత్రి పొంగులేటి అభిమానులు, మాజీ కౌన్సిలర్, ఐఎన్టియుసీ నాయకుడు పత్తి రంజిత్– స్వప్న దంపతులు వారి స్వగృహంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, మాజీ కౌన్సిలర్ అంకెపాక నవీన్, కాంగ్రెస్ నాయకుడు పెద్దినేని హరినాథ్ బాబు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## డాక్టర్ జగ్జీవన్ రామ్ 39వవర్ధంతి



**భద్రాచలం టౌన్, జులై 6(ప్రజాజ్యోతి ) :** ఆదివారం భద్రాచలం పట్టణం లోని మాదిగ సంఘాల ఆధ్వర్యంలో అణగారిన కులాల హక్కుల కోసం శ్రమించిన మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం తెలంగాణ మాదిగ దండోరా జిల్లా అధ్యక్షులు గురజాల వెంకటేశ్వర్లు మాదిగ, ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ జిల్లా సీనియర్ నాయకులు అలవాల రాజా పెరియార్ ,సత్యనారాయణ మాట్లాడుతూ బాబూ జగ్జీవన్ రామ్ "అణగారిన వర్గాల అభివృద్ధి కోసం అలుపెరుగని కృషి చేసిన మహనీయుడు, మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ స్వాతంత్ర్య సమర యోధుడిగా, సంఘసంస్కర్తగా రాజకీయ నాయకుడిగా దేశానికి ఆయన అందించిన సేవలు చిరస్మరణీయం. నేడు బాబూ జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలతో నివాళులు అర్పించారు. ప్రజా ప్రతినిధులు ప్రభుత్వం బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాన్ని భద్రాచలం ప్రధాన కూడలిలో విగ్రహ ఏర్పాటు చేసి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మహాజన మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలు మేకల లత, మాదిగ మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలు వలదాసి వెంకటమణ, ఇసంపల్లె ముత్యం, పేరాల వెంకటేశ్వర్లు, పిడియాల నాగ శ్రీను,సినిగిరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జయప్రదం చేయండి



**భద్రాచలం టౌన్,జూలై 6(ప్రజాజ్యోతి) :** కేంద్రంలో మోడీ ప్రభుత్వం తీసుకువస్తున్న నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని, కేంద్రం అనుసరిస్తున్న ఉద్యోగ, కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలను ఖండిస్తూ ఉద్యోగ, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో 9వ తేదీన దేశవ్యాప్తంగా జరపతలపెట్టిన సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ పట్టణ కన్వీనర్ బండారు శరత్బాబు పిలుపునిచ్చారు. ఆదివారం వైవి.రామారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న 8 గంటల పని విధానానికి బదులు 10గంటలపనివిధానం ఇప్పటికే ఏపీలో తీసుకువచ్చిందని, తెలంగాణలో కాంగ్రెస్ కూడా అమలుచేయాలని ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. ఇటువంటి కార్మిక, ఉద్యోగ వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని ఆయన కోరారు. సీఐటీయూ జిల్లా సీనియర్ నాయకులు జిల్లా ఉపాధ్యక్షులు ఎంబి.నర్సారెడ్డి మాట్లాడుతూ సమ్మె జయప్రదం కోసం ఇప్పటికే విస్తృతంగా ప్రచార కార్యక్రమాలు చేపట్టామని, 9న జరిగే ర్యాలీకి ఉద్యోగులు, కార్మికులు, సంఘటిత, అసంఘటిత కార్మికులు పెద్దసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు గడ్డం స్వామి, సీఐటీయూ నాయకులు పారెల్లి సంతోష్కుమార్, కొలగాని రమేష్, నకిరికంటి నాగరాజు, అజయ్కుమార్, రాము, నాగరాజు, భూపేందర్లు పాల్గొన్నారు.

## పెండింగ్ స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్, బెస్ట్ అవాలబుల్ స్కీం పెండింగ్ బిల్లులు తక్షణమే విడుదల చేయాలి

- ఎమ్మెల్యేకు ఎస్ఎఫ్ఐ నాయకుల వినతి



**భద్రాచలం టౌన్,జూలై 6 (ప్రజాజ్యోతి):** భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్లు, ఫీజు రియంబర్స్మెంట్, బెస్ట్ అవాలబుల్ బిల్లులు తక్షణమే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కొప్పుల రవీందర్ అధ్యక్షతన ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావును కలిసి ఆదివారం వినతిపత్రం అందజేశారు. విద్యార్థుల వద్ద నుంచి కళాశాల యాజమాన్యాలు బలవంతంగా ఫీజులు కట్టాలని, విద్యార్థులను తల్లిదండ్రులను వేదిస్తూ పెండింగ్ ఫీజులు బలవంతపు వసూళ్లు చేస్తున్నారని, అయినా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని ఆరోపించారు. 18 నెలలు గడుస్తున్నా నేటివరకు విద్యాశాఖామంత్రిని నియమించలేదని, విద్యారంగంలో అనేక సమస్యలతో సతమవుతున్నా పట్టించుకోకపోవడం సిగ్గుచేటన్నారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు తక్షణమే ప్రభుత్వం దృష్టికి ఈ విషయం తీసుకువెళతానని, విద్యార్థులకు అన్యాయం జరగకుండా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు రవీందర్, చందు, వర్ధన్, దేవ తదితరులు పాల్గొన్నారు.

### ప్రయివేటు విద్యాసంస్థలపై చర్యలు శూన్యం : పీడీఎస్

ప్రయివేటు విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం విఫలమైందని, భద్రాచలం ఏజెన్సీలో ప్రయివేటు విద్యాసంస్థల్లో విచ్చలవిడిగా స్కూల్ యూనిఫాం, టై, బెల్టు అమ్మకాలు జరుగుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడంలేదని పీడీఎస్యూ భద్రాచలం డివిజన్ అధ్యక్షులు దండుగుల రామ్చరణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్పొరేట్, ప్రయివేటు పాఠశాలల్లో ఫీజుల దోపిడీని అరికట్టి, అనుమతి లేని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు.

## నేడు ఐటీడీఏలో గిరిజన దర్బార్



**భద్రాచలం, జూలై 6,ప్రజాజ్యోతి :** భద్రాచలం ఐటీడీఏ కార్యాలయంలో సోమవారం గిరిజన దర్బార్ కు అన్ని శాఖల యూనిట్ అధికారులు సకాలంలో హాజరుకావాలని ఐటీడీఏ పీవో రాహుల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10.30 గంటలకు ఐటీడీఏ సమావేశ మందిరంలో హాజరు కావాలని కోరారు. గిరిజనులు వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా దరఖాస్తు చేసుకోవాలన్నారు.

## సేవా దృక్పథంలో లైన్స్ క్లబ్ ప్రత్యేకం

- నూతన కార్యవర్గం సేవలను మరింత విస్తరించాలి.. ఎమ్మెల్యే జారే





**అశ్వారావుపేట, జూలై 06, ప్రజాజ్యోతి:** ప్రజలకు అవసరమైన సేవా కార్యక్రమాలలో లైన్స్ క్లబ్ చేస్తున్న సేవలు ప్రత్యేకమని నూతనంగా ఏర్పడినా కార్యవర్గం సేవలను మరింత విస్తరించాలని అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ అన్నారు. ఆదివారం లైన్స్ క్లబ్ 40వ సారి కొలువుతీరిన నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే జారే ఆదినారాయణ హాజరై క్లబ్ అధ్యక్షులు లక్కినేని నరేంద్రబాబుతో పాటు నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.ఆయన మాట్లాడుతూ ప్రజలకు సేవను అందించే ఏ సంస్థలకైనా ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం ఉం టుందని, వ్యక్తిగతంగా నేను కూడా అవసరమైనప్పుడు అందుబాటులో ఉం టూ పూర్తి సహకారం అందిస్తానన్నారు. సేవలను అందించడంలో లైన్స్ క్లబ్ ఎన్నో దశాబ్దాలుగా ప్రజలకు చేదోడు వాదోడుగా ఉందన్నారు. ఈ కార్యక్ర మంలో లైన్స్ క్లబ్ కార్యదర్శి సూర్యారావు, కోశాధికారి జే. బ్రహ్మారావు, యూఎస్ ప్రకాష్ రావు దుబాకుంట్ల దుర్గారావు, భూక్య ప్రసాదరావు, కోటగిరి మోహన్ రావు, తాడేపల్లి రవి ఇనుగంటి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు





**పాల్వంచ(టౌన్). జులై 6,ప్రజాజ్యోతి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణంలో బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ గారి జయంతిని ఘనంగా నిర్వహించారు. వేడుకలలో భాగంగా ఆయన చిత్రపటానికి పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తమ కృషిని తెలియజేశారు.ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పొనిశెట్టి వెంకటేశ్వర్లు గారు మాట్లాడుతూ –"డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ గారు భారతదేశ చరిత్రలో చెరగని ముద్ర వేసిన గొప్ప దేశభక్తుడు. దేశ సమగ్రతకు, ఐక్యతకు జీవితాన్ని అర్పించిన మహానుభావుడు. కాంగ్రెస్ పాలనలో రెండు జెండాలు, రెండు రాజ్యాంగాలు ఉన్న పరిస్థితుల్లో భవిష్యత్తులో దేశ సమగ్రత దెబ్బతినకూడదని , ఒకే జెండా – ఒకే రాజ్యాంగం అవసరమని గళమెత్తిన ధీరుడు. 1951లో భారతీయ జనసంఘ్ ను స్థాపించి, హిందూ జాతీయ వాదానికి బలమైన స్థాయిని కల్పించిన రాజనీతిజ్ఞుడు." అని అన్నారు "దేశాభివృద్ధికి, సమగ్రతకు రాజకీయాలు వినియోగించాలి అనే దృక్పథం అప్పటినుంచే ఆయనలో ఉంది. అదే దారిలో నేడు ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారు 'సబ్ కా సాథ్ – సబ్ కా వికాస్ – సబ్ కా విశ్వాస్ – సబ్ కా ప్రయాస్' నినాదాలతో కుల, మత, ప్రాంత భేదాలు లేకుండా దేశ అభివృద్ధికి పాటుపడుతున్నారు." అని అన్నారు .

### ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు:

బీజేపీ మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శులు భూక్యా సీతారాం నాయక్, యడ్లపల్లి శ్రీనివాస్ కుమార్ కొత్తగూడెం నియోజకవర్గ కో–కన్వీనర్ బుడగం రవి కుమార్ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు దోమల రమేష్ కిసాన్ మోర్చా నాయకులు భూక్యా వెంకట్ జిల్లా కౌన్సిల్ మెంబర్ దున్నపోతుల రాజు కాల్వ ప్రసాద్, బత్తుల వెంకటేశ్వరావు, గుండు రాజు, బానోత్ వెంకట్, నాగూర్ మీరా, శేఖర్, గిరి గౌడ్, గంధమల్ల రాము, ప్రతాప్, వెంకన్న, సీతారాములు, వెంకటేష్, డి. శ్రీను, క్రాంతి తదితరులు.